# మానవత్వం మేల్కొంది

★

రచన : శ్రీ పరిణాం రామాచంద్రమూర్తి



అర్ధరాత్రి వేళ : ధరిత్రి గాఢ సుషుప్తిలో మునిగున్న వేళ. ధనమదాంధుల నాగరికత తెరతొలగి నిజ రూపం నగ్నంగా నర్తించు వేళ. దోమల సంగీతం విన్పించు వేళ. దోపిడి గాళ్ళకు దివ్య ముహూర్తమయిన వేళ. దరిద్ర నారాయణులకది శివరాత్రి వేళ.

అంతా అంధకారమయంగా ఉంది. చీకటి నల్లగా కాటుకలాగుంది. తారులాగుంది. నిశీధి జడలు విరియబోసుకుని నర్తిస్తుంది భయంకరంగా, ఆకాశం శూన్యంగా ఉంది. నిర్భాగ్యుని మనసులో ఆశలాగ తారకలు మిణుకు మిణుకుమని మెరుస్తున్నాయి.

దూరంగా శ్మశానంలో, ప్రజలను అన్యాయంగా దోచిన సొమ్ములో వాటాలకై తగూలాడుకునే పెద్ద మనుషుల్లాగ చచ్చిన పీనుగులకై తగులాడుతూ నక్కలు అరుస్తున్నాయి.

ఆ నిశీధిలో, ఆ భయంకర వాతావరణంలో జగత్తంతా నిదురబోయింది నిద్రాదేవి బడిలో మత్తుగా.

చెట్టు నిదురబోయింది, పుట్ట నిదురబోయింది, బడి నిదురబోయింది, గుడి నిదురబోయింది. గుబురుగానున్న గూటిలో గువ్వ నిదురబోయింది, గుడిసెలో అవ్వ నిదురబోయింది, జడలో పువ్వు నిదురబోయింది, పక్షులు నిదురపోయాయి, పలిటలు నిదురపోయాయి, ఆకాశం నిదురపోయింది, అవనియావత్తు నిదురపోయింది, కాని___

అతను నిదురపోలేదు. అందరినీ కరుణించిన నిద్రాదేవి అతన్ని కరుణించలేదు. ఎర్రగా చింతనిప్పుల్లాగ ఉన్న అతన్ని కళ్ళను చూసి జడుసుకుంది. రాత్రి మేలుకునేవారు ముగ్గురు. వారు___యోగి, భోగి, రోగి.

యోగి___తన సాధన కనువుగా ఉంటుందని, సాధన చేయటానికి మేల్కొంటాడు.

భోగి___తన విలాసాల్లో మునిగి నిద్రరాక మేల్కొంటాడు.

రోగి___రోగంతో, బాధతో నిద్రపట్టక మేల్కొంటాడు.

కాని అతను యోగి కాదు, భోగి అంతకన్నా కాదు, రోగి అసలే కాదు!

'మరవెరు?'

అతను జోగి, అనబడే జోగులు.

---

టుంది? కులం లేని తన్ను ఎలా సహిస్తుంది?

అవును! నిజమే, ఈసమాజ వ్యవస్థే అంత! ఈ డబ్బు మనుషులే అంత! వీసమెత్తైనా మానవత్వ ముండదు!

'పెళ్ళికి డిగ్రీకి ఏం సంబంధం! ఆదర్శానికీ కులానికీ ఏం సంబంధం! ఈ మారని వ్యవస్థలో తను వొట్టి పిచ్చివాడు. మాటల్ని చూసి లొంగిపోయినాను' అని తిట్టుకున్నాడు. ఆ భావాన్నే నాల్గు రోజు లర్వాత పాటగా రేడియో ప్రసారం చేసింది. ఆ విషాదా వేశ గీతం వింటున్న ప్రేమ చలించిపోయింది.

అతనికి నిద్ర రావటంలేదు, దుఃఖం పెల్లుబుకుతోంది వెల్లువగా, అతని జుట్టు చెదరిపోయిఉంది. కళ్ళనుండి ధారాపాతంగా వెలువడుతూంది అశ్రుధార. హృదయంలో ప్రజ్వరిల్లుతున్న దుఃఖాగ్ని పైకెగసి కళ్ళనుండి ప్రతిఫలిస్తుందా అన్నట్లున్నాయి కళ్ళు. ముఖంలో ఏదో చెప్పలేని బాధా, దుఃఖం, దైన్యం గూడుకట్టుకున్నాయి.

హృదయాన్నేదో అదృశ్యహస్తం పిడికిలిబట్టి నలిపేస్తున్నట్లు బాధపడుతున్నాడు. సూదుల్తో పొడుస్తున్నట్లు గిలగిలాడుతున్నాడు.

ఆ గుడిసెలో గుడ్డిదీపం వెలుగుతుంది, పతివ్రతామణి పెదవిపై చెరగని నవ్వులా, పసివాని కన్నుల్లా వెలిగే కల్మష రహితమయిన కాంతిలాగ.

ఆ చిరుదీపం వెలుగులో మాసిపోయిన ప్రేములోంచి నవ్వుతూన్న గాంధితాత ఆత్మజ్యోతిలా వెలుగుతూంది.

జోగులు గాఢంగా నిట్టూర్చి తలెత్తాడు.

గుడిసెంతా చిందరవందరగా ఉంది. అన్ని వస్తువులూ చెల్లా చెదరుగా పడివున్నాయి. ప్రతి వస్తువులోను అచ్చి, చచ్చిపోయిన తనకూతురు అచ్చి ప్రతిబింబిస్తుంది.

ఏమనిషికయినా, తానమితంగా ప్రేమించింది, అభిమానించిందేదయినా, కోల్పోవటం సంభవిస్తే ఆతని, ఆవేదన, దుఃఖానికంతుండదు. అతని బాధ వర్ణనాతీతం. సున్నిత మనస్కుడయితే దాని తట్టుకోని మరి తిరిగి మనిషి కాలేడుకూడా!

అందుకేనేమో జ్ఞానులూ, తత్వవేత్తలూ, మమకార రహితంగా ఉండమని, ఐహికమయిన సుఖాలకు ప్రాకులాడి, అందనివాటికై అర్రులు చాచకుండా, నిమిత్త

"శ్రీ బాలసుబ్రహ్మణ్యం"


BMF

# పంపులు - మోటార్లు

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణలచే తయారుచేస్తున్నాము

విశేషాంశాలు:

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచి నీళ్ళు.
* ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనది.
* నిశ్శబ్దంగా పరుగు.
* శ్రేష్ఠమైన తయారి.
* ఖర్చులో తక్కువ.



తయారుచేయువారు:—

బాలసుబ్రహ్మణ్యా ఫౌండరి

పటేల్ రోడ్ (Phone No. 24313) కోయంబత్తూరు - 641009

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు:—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (డక్కన్) నెం. :-8570-2 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఎ.పి.)

మాత్రంగా, తటస్థంగా, తామరాకుపై నీటిబొట్టులా ఉండమంటారు. అది అందరికి సాధ్యమవుతుందా?

అతనికి గోడపై రాములవారిఫోటో కన్పడింది.

రాములవారంటే లచ్చికెంతో ప్రీతి! ఆరాధనా. ప్రొద్దుటలేచి పూజించనిదే ఏపని చేసేది కాదు. ఏకపత్నీ వ్రతుడూ, భక్త సులభుడు, ఆశ్రితవత్సలుడు అయిన ఆయనంటే లచ్చికి ఇష్టం.

ప్రక్కన గాంధీగారి ఫోటో, అహింసామూర్తి, మహామనిషి, జాతిపిత, శాంతిధూత, మానవుల్లో మాణిక్యం అయినటువంటి బోసినోటి గాంధి తాతంటె ఆమెకు విపరీతమయిన భక్తి ప్రేమ.

ప్రక్కన లచ్చి ఫోటో, రెండు జడలతో, మీన నేత్రాలతో అందంగా మెరిసిపోతున్న తన లచ్చి ఫోటో, ఆమె పరీక్షకు తీయిందుకున్న ఫోటో.

తన ప్రాణానికి ప్రాణం, తన ఉపిరి అయిన లచ్చి లేదు.

తన్ను రకరకాల విషయాలుగురించి చెప్పి, ఆనందంలో ముంచెత్తి, నవ్వించే, లచ్చి లేదు. వెళ్ళిపోయింది, తన్నొంటి రివాడ్ని చేసి, దుఃఖసాగరానముంచేసి. లచ్చి తనింటికే మాలక్ష్మి, తన ప్రాణం, తన సర్వస్వం.

ఆ లచ్చి, ఇకలేదు. మరిరాదు, రాలేదు.

తన్నొదిలేసి ఎవరికి తెలియని, ఎవరూ రాలేనిచోటు కెళ్ళిపోయింది, ఈ లోకంలో కుళ్ళు కల్మషాలకతీతంగా అహంకార, అమానుషాల కాలవగా, అన్యాయం, ద్వేషం, పగ, ప్రతీకారం, సంకుచితత్వం, దుర్మార్గాలకు దూరంగా వెళ్ళిపోయింది.

ఫోటోలో లచ్చి నవ్వుతూంది.

ఆ నవ్వు తనకానందాన్ని ఆహ్లాదాన్ని కలుగజేసేది ఒకప్పుడు.

ఇప్పుడు—

హృదయంలో దావానలాన్ని రగిలిస్తూంది.

గుండెలో మండుతుండే దుఃఖాగ్ని ఎగదోస్తూంది.

ఫోటోను చూస్తూ మయిమరుస్తున్నాడు. ఆదుఃఖంలో తీయని గడచిన గతస్మృతులు మనసులో మెదిలాయి.

లచ్చి పుట్టిన మూడో ఏటనే భార్య మరణించింది. దాన్నంతా తన—పాలికే, తెల్లగా అందంగా ఉంటుంది లచ్చి.

మావాఁ లచ్చిని బాగా పెంచాలి, దాన్ని ఎన్నికష్టాలయినా చదివించాలి. ఇంజనీరు గారమ్మయిలా పుస్తకాలు పట్టుకొని, టకటకా ఇంగ్లీషు మాటాడిస్తు, బడికెల్తో ఉంటే సూడాల, ఏం మావాఁ ఏటంటావ్' అనేది.

'అలాగేలేవే మనకదొక్కతే కదా! ఎంత కష్టమయినా అలాగే చేద్దాం'—అనేవాడుతను.

ఆ మూడేళ్ళు ఆనందంలో తేలిపోయారు, తన ఇంట్లోనేతప్ప వేరే స్వర్గం లేదనుకున్నారు, హఠాత్తుగా కలరావచ్చి లచ్చి తల్లిని తీసుకుపోయింది.

దాన్తో కృంగిపోయి మెల్లగా తేరుకుని, ఆ దుఃఖాన్ని కూతురు పెంపకంలో మరచిపోయి, ఆనందంగా హాయిగా గడిపేస్తున్నాడు రోజులు.

మంచి పిల్లోడ్ని చూసి పెళ్ళిచేసి మురిసిపోదా మనుకున్నాడు. ఆ కోరిక తీరనేలేదు. పచ్చగా ఉన్న తన సంసారాన్ని ఓర్వలేని విధి విచ్ఛిన్నంచేసింది. నిలువునా కూలదీసి నాశనంచేసింది.

ఇరుగువాడు పచ్చగా ఉంటే పొరుగువాడు ఓర్వలేడుకదా!

పై పార్టీవాడికి మంత్రి పదవిస్తే, ఇంకో పార్టీకి మంట! ఇద్దరూ చేయాలనుకున్నది, చేయపోయెది, చేసేదికూడా ఒకటే. దేశాన్ని ఉద్దరించటమే! అది ఎవరు చేస్తే నేంపోయిందా!

ఓర్వలేని విధి తమ పచ్చని సంసారంతో ఆడుకొంది, వేళాకోళం చేసింది, వికటాట్టహాసం చేసింది. క్రూరంగా తన ప్రాణంవంటి లచ్చిని తననుండి వేరుచేసి తీసుకుపోయింది. తన లచ్చిని సంపేసింది. లేదు—

దరిద్రం రూపంలోవచ్చి దరిచేరింది, కాటేసింది కసిగా.

దరిద్రాన్ని భరించలేక లచ్చి చచ్చిపోయింది.

మామూలుగా చావలేదు. బలవంతంగా చచ్చిపోయింది, చెరువులోపడి ప్రాణం తీసుకుంది, లచ్చి చచ్చిపోయి సుఖపడింది, తను బ్రతికుండి ప్రతీరోజూ చస్తున్నాడు.

గుడిసెలో కాలం స్తంభించినట్లుంది, శోగులుకి దుఃఖం ఆగటం లేదు, ఉండిఉండి, తెరలు తెరలుగా, అలలు అలలుగా పెల్లుబుకుతోంది.

‘ఏరా జోగీ! ఇంకా తొంగోనే దేటిహా!’

అంటూ ప్రవేశించాడు ప్రక్క గుడిసెలో ఉంటున్న సన్యాసి, సుభ్రంగా తాగేసి అప్పటిదాకా ఊరుబయట గుడిలో పేకాడి, జేబులు దులుపుకొని, బోతుపాతు జోగులు గుడిసెలో దీపం వెలగటంచూసి జోగులు మేలుకునుండటంచూసి అడిగాడు, జేబులోంచి చీట్ల పేక తీసి!

‘ఏరా! ఒహద్దాటేమేటి?’


‘............’

సన్యాసి దగ్గర కొచ్చాడు, ‘ఏట్రా అలాగున్నావ్’ బావురుమన్నాడు జోగులు. దుఃఖం పెల్లుబుకగా!

సన్యాసికేం తోచలేదు, ఏంచేయాలో! కాస్సేపుండి అన్నాడు. ఒల్లకోరా! పుట్టినాళ్ళు సవ్వకుండా ఉంటారేటి! రేపో, ఎల్లుటో నువ్వూ నేనూ అందరూ సచ్చేవాళ్ళమే’ ఏడుస్తూ కూకుంటే అదేమన్నా దిగొస్తాదేటి’ ‘లేదురా! నా లచ్చి ఇంకా బ్రతికుండేది! అది కాలంతీరి చావలేదు. నా దరిద్రం భరింపలేక బలవంతాన చచ్చింది. నా గుండెల్లో మంటలు పెట్టిపోయిందిరా!’ ‘అది అందుకు చావలేదేమో, దానిక్కారణం ఏటు!’

చటుక్కున తలెత్తాడు జోగులు, అతని కళ్ళు ప్రశ్నార్థకంగా చూశాయి.


పిండి రుబ్బే మెషిన్!!



* విధ్యుత్ శక్తితో పరిగెత్తే క్రొత్త నమూనా పిండి రుబ్బే మెషిన్.

* ఇంటి పనికీ, హోటల్సుకూ, కేంటీన్ లకు చాలా వుపయోగమైనది.

**Silent Running, Long Life,**

**Mini Wet Grinder For House Use.**

మినిలైప్ గ్రైండర్

ఇంటి పనులకుగాను “మిని లైప్” పిండి రుబ్బే మెషిన్ రెడిగా వున్నది.

విశేషాంషములు :—చూచుటకు అందముగా వుండును. చిరకాల మన్నిక, నిశ్శబ్దమైన పరుగు, ఖర్చులో తక్కువ.

ఆంధ్రప్రదేశానికి సోల్ సెల్లింగ్ ఏజెంట్లు.

శ్రీ బాలాజీ మిల్ స్టోర్సు, 145-ఎ, రాష్ట్రపతి రోడు, సికిందరాబాదు-3 (ఎ.పి.)

: తయారించువారు :

Phone : 32023 & 31577

**Sri Venkateswara Engineering Works,**

54, Mettupalayam Road : : COIMBATORE-641011


OSR

'అది...అది...' చెప్పలేకపోయాడు సన్నాసి, గుటకలు మింగాడు, 'చెప్పరా! కారణం ఏటీ చెప్పు! నా బంగారు తల్లి లచ్చి ఎందుకు చచ్చిపోనాదో చెప్పు?' జోగులు లేచి సన్నాసిని పట్టుకు గుంజుతూ అడిగాడు, సన్నాసి ఒణికిపోయాడు, ఏటి చెప్పాలో తెలియలేదు, గొంతు పెగల్చుకొని అన్నాడు, 'క్రిందటి నెల పోస్టారమ్మాయి ఎందుకు రిపాసుకు చచ్చింది! అందుకే!' ఆమాట వినగానే బళ్ళుమండింది జోగులుకి, కోపంతో వణికిపోయాడు, ముఖంనిండా చెమటలు, పట్టాయి. కళ్ళు ఎర్రబడ్డాయి, 'లేదు! నా లచ్చి అలాటిది కాదు, ఒరే ఎట్రాకూకావ్! చంపేస్తాను దొంగనాయాల, నా లచ్చి అలాటితప్పుడు పన్లు చెయ్యదురా! జాగ్రత్త! తాగుబోతెదవా! నోటికొచ్చినట్లు కూశావంటే ఎముకలిరేస్తాను!'

'అవున్రా! దాని సంగతి నాకు తెల్దేంటిగాని, అది రత్నంలాటిదే నిజంగా, కాని ఆడు బలవంతంగా దాన్ని చెరచేడ్డ ఆరోజు నువ్వూ ఊర్లో లేవు, మా ఆడదాన్తో దానికెంతో చనువు గదా! దానికి అంతా చెప్పి ఏడిసిందిట మా అయ్యకు చెప్పొదని బట్టాయించుకుందిట, పాపం దానికి అన్నం పున్నం తెలీదు' అన్నాడు సానుభూతి కురిపిస్తు. క్రోధంతో పళ్ళు కొరికాడు జోగులు, మండుతున్న చిన్నమంటపై డబ్బా పెట్రోలు గుమ్మరిస్తే గుప్‌మని మంటలేచి పుజ్వరిల్లినట్లు అతనిలో క్రోధాన్ని ఎగసి ప్రజ్వరిల్లింది. 'ఒరేయ్ చెప్పరా! ఎవడాడు?' వాడి అంతు తీయిస్తానిప్పుడే! వాడి రక్తం కళ్ళచూస్తా! చెప్పరా చెప్పు!' 'ఎవుడో కాదు, నీకు తెలిసున్నాడే! 'మీ యజమాని రెడ్డి నాయుడు' అని తూలుతూ బయట కెళ్ళిపోయాడు సన్నాసి.

కోపంతో నిలువెల్లు వణికిపోయాడు, ఒళ్ళంతా కారం రాసినట్లు అయింది, అగ్ని కాణ్యంతో డైనట్లు భగభగలాడిందతని హృదయం. ప్రతీకార జ్వాల రగిలి మంటకేగసింది, పగ, కసి, కోపం హృదయాన్నా వరించాయి, అతను సమయాసమయాలు యోచించలేదు. సుడిగాలిలో బయట కురికాడు.

* * *

రెడ్డినాయుడు ఆ ఊరంతటికీ మకుటంలేని మహారాజు లాటివాడు. ఆ ఊర్లో లంకంత కొంప, ఏభై ఎకరాలు మాగాణి, ఇరవై ఎకరాలు మామిడి తోట, పదెకరాలు కొబ్బరి తోట ఉన్నాయి. ఆ ఊర్లో నేకాక, రాజధానిలో మినిస్టరీ లెవల్లో పలుకుబడిఉంది. అన్నిటి తోపాటు అతని ఒంట్లో బ్లడ్ ప్రెషరుంది.

నాయుడికి సుమారు నలభై అయిదేళ్ళుంటాయి. ఒక్కతే గారాబు కూతురు ఉష, పిల్ల చిన్నప్పుడే భార్యపోయినా నాయుడు మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. చేసుకోవాలనే కోరికా, అవసరమూ అతనికేం కన్పించలేదు. నెలకు రెండు వారాలు పట్టణంలో గడుపుతాడు నాయుడు. పట్టణంలో పంచదార, బియ్యం దొరకటం కష్టంగాని, డబ్బుపెడితే పెద్దపెద్ద హోటల్లో మధువు మగువ రెండూ దొరుకుతాయి కష్టంలేకుండా, అతను దిగేటటువంటి హోటల్లోనే. విలాసపురుషుడు ఉష్ణ


Regd. No: 6949 ★

H.H.M

ఎల్లప్పుడూ
హాలెండ్
ఇజిప్షియన్
బనియన్లనే
ఉపయోగించండి.
★

TRADE MARK

* హాలెండ్ ఇనామ్ షైన్.
* హాలెండ్ ఇంటర్ లాక్.

కరెక్ట్ సైజ్
నైస్ ఫైన్ బనియన్లు
చెడ్డీలు మరియు కాలర్ షర్ట్స్.

ఆంధ్రప్రదేశమంతటనూ ఏజెంట్లు కావలెను.

: వివరములకు :

**Holland Hosiery Mills**
14-(2) F, COLLEGE ROAD,
TIRUPUR - 638602

నాలుగు రోజులు జల్సా చేసి తిరిగొస్తుంటాడు. అతను ఏమీ పట్టించుకోకుండా జీవితం గడిపే జ్ఞానిలాంటివాడు. ఆస్థి వివరాలు చూడ్డానికో మేనేజరు, తోట చూడ్డానికి నమ్మకస్థుడు అమాయకుడూ అయిన జోగుల్ని పెట్టాడు తనమీదే బాధ్యత ఉండదని, అంతా తనచేతిలో ఉన్నాదని జోగులెప్పుడు దుర్వినియోగం చేయలేదు. అక్రమంగా ఆర్జించవూ నుకోలేదు. తింటున్నది బాలుకద. అడ్డమైన లంచాలు అవి మేసి పొట్టలు పెంచే పెద్దమనిషి కాడాతను. ఎక్కడేనా గడ్డి కాస్త కనపడ్డమే తడవుగా, మళ్ళీ దొరుకుతుందో లేదో, లేకపోతే వాలో పోస్టలెక్కడ మేయాల్సివస్తుందని, ఆశగా, ఆఖరు అత్యాశగా తినేసే పశువుల్లాగ, అడ్డమైన గడ్డికి కూడా తెట్టి మేడలు కట్టేసేందుకు తను ఏ డిపార్టుమెంటు (గవర్నమెంటుగాని ప్రయివేటుగాని) లోనూ ఉద్యోగి కాదు.

ప్రొద్దుటంత గంజీ అన్నం తిని సాయంత్రదాకా ఒళ్ళు దాచుకోకుండా, కష్టించి, చెమటోడ్చి పనిచేసే కష్టజీవి. అంత కష్టపడినా సరిగా కడుపునింపుకోలేని అదృష్ట జీవి. తోటలో పనేకాకుండా ఇంట్లో పని మానేవాడు జోగులు. నాయుడుగారి కూతుర్నాడించే వాడు, షికారు తీసుకెళ్ళేవాడు, ఆదికోరింతలు కొట్టి పాప నోటితో నవ్వుతుంటే పొంగిపోయేవాడు. పరవ శించిపోయేవాడు, జోగులు కేం దురదృష్టమో పెళ్ళయి ఆరేళ్ళయినా పిల్లలు పుట్టలేదు.

తెల్లగా, బొద్దుగా, ముద్దుగా, ఎంతో ఆరోగ్యంగా ఉన్న నాయుడుగారి కూతుర్ని చూసి, తనకూ ఇలాంటి కూతురు పుడితే బాగుండునని మురిసిపోయేవాడు, కలలు కనేవాడు, అతని పూర్వ జన్మ కృత ఫలమో, భార్య చేసిన నోముల ఫలమో అతని కలలు ఫలించాయి. అతని కోరిక తీరి కూతురు కలిగింది, అందంగా ఉండి, తెల్లగా మంచి ఒళ్ళుతో ముద్దొస్తుంది, అతని ఆనందం వర్ణనాతీతం, అతని ఆనందం ఎంతో కాలం నిలువలేదు.

సుఖదుఃఖాలు వెలుగునీడలవంటివి, రాత్రి పగలు వంటివి, ఒకదాని వెంట మరొకటి వస్తుంది, రాక తప్పదు. ఏదీ శాశ్వతం కాదు, సుఖమూ శాశ్వతం కాదు, దుఃఖమూ కాదు, ధనం, భోగం, యువతి, యవ్వనం ఏదీ కావు శాశ్వతం, ఆ క్షణం శాశ్వతం కాదు, మరు క్షణం మనది కాదు.

ముందు జరిగేది తెలియదు, మనకు తెలిసింది, కోరుకున్నది, మనం కావాలనుకున్నా జరగదు, అంతా మాయ. సృష్టి, స్థితి, లయాలకు కారణభూతుడైయిన జగదీశ్వరుని చేతిలో మనం ఆటబొమ్మలు. పనికం[illegible] విడచి, ఆనందంగా, హాయిగా గడుస్తున్న కాలంలో రోగంతో హఠాత్తుగా భార్య పోయినతరువాత జోగులు మదిలో మెదిలిన భావ. అతని అభిప్రాయం అది.

భార్య పోయింది, గలగల గలగల గజ్జెలు ఘల్లు ఘల్లు మంటూండగా హుషారుగా పరుగెడుతున్న సంసార మనే జోడెద్దు బండిలో ఒకటి పడిపోయింది

చక్కని అల్లిక - చిరకాల మన్నిక.




వీనస్ నిట్టింగ్ కంపెని,

తిరుపూరు-638604.

బండి పడిపోయింది, రెండోది లాగలేక విలవిల్లాడింది, గింజుకుంది, కాని ఏంచేయగలదు, బరువు దించుకోలేదు ముందుక్కదల్లేదు.

భార్య మరణం అతని హృదయాన్ని తీవ్రంగా గాయపరచింది. శరాఘతం తిన్నపక్షిలా గిలగిల్లాడాడు, విలపించాడు. అతనికి జీవితం అంటే రోత కల్గింది. జీవితంలో మాధుర్యం కనిపించలేదు. అంతా శూన్యం నిస్తేజం కన్పించింది. బ్రతుకుమీద ఆశసన్నగల్లింది. బ్రతకటం దుర్భరమూ అనవసర మన్పించిందతనికి.

అతనిలో జీవకళ నశించింది. అతనిలో జీవనజ్యోతి ఆరిపోయింది. జీవచ్ఛంలా బ్రతుకసాగాడు. అతనికి సంసారంపైని రోత కలిగింది. విరక్తి జనించింది. మానవ జీవితమంతా దుఃఖభాజనమూ మాయావిలసితమూ అన్పించింది. కాని అతను సన్యాసి కాలేదు. బంధాలను తెంచుకోలేకపోయాడు. ఏదో అదృశ్య శక్తి కళ్ళెంవేసి వెనక్కులాగి సంసారమనే సాలెగూడులో పడేసింది.


తమిళనాడు ప్రభుత్వముచే
అంగీకరించబడినది.
Reg. No. MDU--SSI--23--231-1--02
ఎల్లప్పుడూ...
LOTUS HAND LOOMS MADURAI.
లోటస్ బ్రాండ్
టర్కి, జకార్డ్, టవల్స్‌లనే వాడండి!
: తయారించువారు :
లోటస్ టెక్స్‌టైల్స్
13, ఖాన్ పాలయం 4 వ వీధి,
మధురై - 625009.


ప్రతీవారికీ జీవితంలో ఎప్పుడో ఒకసారి తీవ్రాఘ తం తగలకమానదు. ఆ క్షణంలో అందరికీ జీవితంపై విరక్తి బ్రతుకయందు నిరాశ, సంసారంపై రో కల్గుతుంది. మనసులో వేదాంతం జనిస్తుంది. కా అందరూ వేదాంతులూ సన్యాసులూ కావటంలేదు కాని మనిషి మనసు అనేటటువంటిది బిలకడలేని కో వంటిది, ఒక్క క్షణం నిశ్చలంగా ఉండని పాదరస వంటిది. ఏదో ఆకర్షణ, ఏదో ఆశ, ఏదో ఆస మనస్సును మరోవైపు లాగుతుంది. మళ్ళీ సంసార పై ఆసక్తి జనిస్తుంది. మళ్ళీ సంసారం, డబ్బు, పిల్లల తాపత్రయం, నిరాశ, నిస్పృహ వాటికి లోను కావటం అదో సుడిగుండం అందులోనే ఉక్కిరిబిక్కిరవడ తప్ప బయటపడలేరు, ఎవ్వరూ! అదే మాయ అంటార తాత్విక వేత్తలు వేదాంతులు.

అతని అంధకార మాయ జీవితంలో ఆ బిడ్డ ఒక వెలుగు రేఖ. ఆ బిడ్డ ఆలనపాలనలో కొంచంకొంచ గతం మరుపులోపడ జొచ్చింది. కొన్నాళ్ళ కతన తిరిగి మామూలు మనిషయ్యాడు. అంతా తల్లి పోలికల ప్రణికి పుచ్చుకొని అందంగా, తెల్లగా పుట్టిందా బిడ్డ గుండ్రటి కళ్ళు, గులాబీ రేకుల్లాటి మృదువైన బుగ్గల నల్లగా తుమ్మెదరెక్కల్లాటి జుట్టు, ఎంతో అందంగా ఉంది. ఆ బిడ్డకు తనకిష్టమయిన పేరు లక్ష్మి అని పెట్టి ముద్దుగా పెంచసాగాడు జోగులు. ఆమెనుచూస్తు ఆమెను పెంచటంలో భార్యవియోగాన్ని మరచిపో గలగాడు. క్రమంగా నిరాశమయమైన అతని మనసులో ఆశలు చిగిర్చాయి. నిస్తేజమయిన జీవితంలో తేజస్సు ప్రసరించింది.

కాలమూ, కెరటమూ ఎవ్వరికోసమూ ఆగవు. మ షులు మారినా మారకపోయినా కాలం ఆగదు. కా చక్రం నిరంతర తనగమనాన్ని సాగిస్తూనే ఉంటుం కాలచక్ర గమనంలో కొన్నేళ్ళు గడచిపోయాయి.

లక్ష్మి యుక్తవయస్కురాలైంది. ఆమె కోరినకో కాదనేవాడు కాదు జోగులు. అల్లారు ముద్దుగా అ గారంగా పెంచాడు. తన భార్య కోరిక ప్రకా చిన్నప్పుడే స్కూల్లో వేశాడు. సహజంగా చు కైంది, తెలివైంది. గాబట్టి అలాఅలా పైకో స్కూలు ఫైనల్‌కొచ్చింది. చురుకుతనమూ, తె

తేటల్తోపాటు ఆమెకు చక్కనైన రూపాన్ని ప్రసాదించాడు దేముడు. యవ్వనం ఆమె అందాన్ని మరింత ఇనుమడింపచేసింది. యువకుల హృదయాల్ని గిలిగింతలు పెట్టేది. చూపరులను ఆకర్షించీ నిలిపివేసే అందం ఆమెది. అప్పుడప్పుడు తండ్రి భోజనం క్యారియర్లో పట్టుకెళ్ళేది. ఒకసారి క్యారియరు పట్టుకొని వెళ్ళింది తోటకు. అప్పుడు రెడ్డినాయుడు తోటలో ఉండి కొబ్బరికాయలు దింపిస్తున్నాడు. రెడ్డినాయుడెప్పుడో చిన్నప్పుడు చూశాడు జోగులు కూతుర్ని. తరువాత చూడలేదు. ఇన్నాళ్ళకు చూచాడు.

'ఒరే జోగులూ, ఎవర్రా ఈ అమ్మాయి' అన్నాడు కాల్సిన చుట్టను నోటినుంచి తీసి చేత్తో పట్టుకొని. మొక్కలికి ఏవేవో గొప్పలుతవ్వుతున్న జోగులు తలెత్తాడు.

'మంచివారే బాబూ, అదేటట్టు అంటారు, లచ్చి, మా అమ్మాయి లచ్చి బాబూ!' ఒక్కసారి ఆశ్చర్యపోయాడు. తన పనివాడు జోగులు కూతురంత అందంగా ఉంటుందని ఊహించనైనా లేదు అతను అన్నాడు ఆశ్చర్యంలోంచి తేరుకుంటూ!

'ఓరి! ఓరి! అప్పుడే ఎంత పెద్దదయిపోయింది! పోల్చుకోలే పోయేనుసుమీ!'

ఆమె అందాన్ని కళ్ళతో తాగేస్తూన్నాడు, హృదయం రెపరెపలాడింది. తనవైపే తదేకంగా రెప్ప వాల్చకుండా చూస్తున్న నాయుడ్ని చూడగానే ఆమెకు వంటిపై వేళ్ళూ, జర్రులు ప్రాకనట్లైంది. ముఖం ప్రక్కకు త్రిప్పుకొంది. అప్పటినుంచి నాయుడి మనసు, మనసులో లేదు. ఆమె అందం అతన్ని వెంట తరుముతుంది. వెర్రెక్కిస్తూంది, వేపుకుతింటుంది. నిలువ నీయదు. అయోమయమైన స్థితిలోపడ్డాడు. ఆ స్థితిలో అతని కాశ్చర్యంకూడా కల్గిందికాస్త. తనెంతమంది అమ్మాయిల్నిబస్తీలో చూడలేదు, ఒక్కరాత్రిఆనందంకై కొన్ని వేలు తగలేసిన ఉదంతాలుకూడా ఉన్నాయి. కాని వాళ్ళెవ్వరూ ఈమె గోటికీకూడా దీటురారు. చూడగానే ఆకర్షించి, తన్ను పిచ్చివాడ్ని చేసేస్తుంది. నిజంగా ఏ అప్సరసో పొరపాటున వాడి కడుపునపుట్టి ఉంటుంది. అతని మనసులో మదన ప్రారంభమయ్యింది. ఆలోచనలో పడ్డాడు నాయుడు.

ఓరోజు జోగులు తోటకు బయలుదేరాడు. అతని మనసంతా అస్తవ్యస్తంగావుంది, ప్రశాంతమైన నీటిలో రాయివిసిరితే చెదిరి కల్లోలమైనట్లు అయింది మనస్సు. రెండు రోజులయి ఇంట్లో బియ్యంలేవు. తిండికూడా సరిగ్గాలేదు. అయినా పట్టుదలగా చదువుతూంది లచ్చి. కాని వచ్చిన చిక్కొకటే. పరీక్షకు ఫీజు కట్టాలి. తనదగ్గర డబ్బు అసలేలేదు. ఇల్లు తనది అని చెప్పుకోటానికంటూ ఉండే దనువంటే అదీ నాయుడి కెళ్ళిపోయే స్థితిలో ఉంది. దానిమీద చేసిన అప్పు నాయుడి కాతాలో, వడ్డీలకు వడ్డీలు చేరుతూ, నాయుడి పొట్ట పెరుగుతున్నట్లే పెరుగుతుంది. నాయుడు అప్పు ఇస్తే ఇంకే బాధా ఉండదు. ఆ పరీక్ష అయిపోతే చాలు. ముందు కాని నాయుడిస్తాడా! అసలే పిసినారి మనిషి. పైసాకలిసొస్తుదంటే పదిమైళ్ళ దూరమైనా చూసుకోడు, పరుగెడతాడు. ప్రాణాలడతాడు దానికోసం అటువంటివాడు మళ్ళీ ఇస్తాడా! అడుగుతే పాత బాకీ

Phone: 35034




Krithi Industries
Ganapathy Post,
Coimbatore-641006
TRADE ENQUIRIES SOLICITED
--SUGUNA

ఎల్లప్పుడూ...

Emerld
—BANIANS—
TRADE MARK
EMERLD KNITTING COMPANY
29, AVANASHI ROAD... TIRUPUR 638602
REGD. NO. 300188

"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి.

కట్టమని గంకుమని అంతెత్తున లేస్తాడు.

అడగాలంటేనే భయంతేసింది జోగులుకి. అయినా అడగాలి తప్పదు. అడగాలనే నిశ్చయించుకున్నాడు. బ్రతిమాలి, బ్రాంపలాడి, ఎన్ని విధాల వీలయితే అన్ని విధాల ప్రయత్నించాలి. తోటకళ్ళేసరికి నాయుడు కనుపించాడు. కొబ్బరికాయలు వలిపిస్తూ. జోగులు కాశ్చర్యంవేసింది. ఎప్పుడూ తోటకురానివాడు ఈ మధ్య తరచుగా వస్తున్నాడేంటాని అందుక్కారణం లచ్చి దర్శనం లభిస్తుందేమోనని ఆశ చేత నే.

ఎప్పుడూ కేరియర్ చేత్తో తెచ్చుకొనివచ్చేవాడు జోగులు. ఆరోజు మామూలుగానే వచ్చాడు. అందుక్కారణం ఇంటిలో ఏదీ లేకపోటమే. ఎక్కడేయినా అప్పుపుడితేనే క్యారియేరు పట్టుకొస్తాను నాన్నా అంది లక్ష్మి. సరేనని బయలుదేరాడు పట్టికడుపుతో.

'ఏరా క్యారేజీ తెచ్చుకోలేదటియాల భోజనానికని గంటల కొద్దిప సెగ్గొట్టటాని కేటి' అన్నాడు.

'లేదయ్యగారూ మద్దినాల మా అమ్మాయిని పెట్టమన్నానండి' నాయుడు ఆలోచనల్లిపడ్డాడు. మదిలో ఏదో ఊహ తళుక్కున మెరిసింది.

'ఈయేడాది పూత బాగుందిరా జోగీ, కుసాబుపట్టి రాలిపోకుండావుంటే బాగానే దిగుతాయి కాయలు' అన్నాడు.

'ఔను బాబూ'

'ఔనురా జోగీ మీ అమ్మయిని చదివిస్తున్నావంట, ఎంత చదువుతుందేటి?'

'చదువులేవో నాకు సరిగ్గా తెలవదుకానండీ, మన ఊర్లో ఉన్న స్కూల్లో ఇదే ఆఖరు ఇంతకన్నా ఎక్కువ లేదుట.'

'అయితే స్కూల్ ఫైనల్ అన్నమాట. ఎలాగైనా



★

జె. జి. ఫిలిమ్స్‌వారి
"పుణ్యంకొద్దీ పురుషుడు"
చిత్రంలో జయంతి,
గోకిన రామారావు,
ఝాన్సీ.

★

అసాధ్యుడివిరా నువ్వు! మొత్తానికి కూతుర్ని బాగా చదివించేస్తున్నావ్! సంబంధా లేవయినా చూస్తు న్నావా?' లేదు బాబు ఇంకా అన్నాడు ఆనందంతో అని, 'చూడాలి బాబు' ఆ చదువు అయిపోతుందికదా ఈ ఏటితో.

జోగులు పొంగిపోయాడు. పరవశించిపోయాడు. నాయుడంతటివాడు తన్ను మెచ్చుకున్నాడు. చదివి స్తున్నందుకు. ఇప్పుడు డబ్బు అడిగితేనో! ఇచ్చేసినా ఇవ్వవచ్చు. ఇచ్చేస్తే దాని ఫీజు కట్టెయొచ్చు అడగా లనే అతని కోరిక మనసులో బయలుదేరి తొందర పెట్టింది. ఒక ప్రక్క బెరుకుగా ఉంది. గుండెల్లో పెనుగులా ఉంది, ఊగిసలాడింది, గొంతు కావచ్చింది, అడుగుదాం, అడుగుదాం అనుకొన్నాడు నిశ్చయించుకున్నాడు, అడగబోయాడు.

'ఆఁ జోగులూ నువ్వో పనిచేయాల్రా, ఏటంటే పట్నంపోయి వెంకటరెడ్డిగారని ఆయన కొబ్బరికాయలు కొన్నాడులే! ఆ బాపతు డబ్బు వెయ్యి రూపాయలు దాకా రావాలి వెళ్ళిపట్రా ఆఁ ఎలాగ వెల్తున్నావ్ కదా! అంటూ మరో రెండు మూడు పన్లు పురమాయిం చాడు. ఒకే తొందరపడి, తిరిగివచ్చేయమాక, పూర్తి చేసుకుమరీరా! రాత్రి ఉండి అర్థమయిందా' అంటు పది రూపాయలు నోటు చేతిలో పెట్టాడు.

జోగులు ఆనందం వర్ణనాతీతం, తనకంత డబ్బు ఎప్పుడూ ఈయలేదు. ఎప్పుడు పట్టణం పంపించినా రెండో మూడో చేతిలో పెట్టి వెళ్ళనిచ్చేవాడు, ఇప్పు డడిగితే తనకు అప్పుకూడా ఇచ్చేయొచ్చు, అతనికి ఆనందం ముప్పిరిగొనగా నోటమాట రాలేదు. అతని ఆనందం పది రూపాయలు దొరికినందుకు కాదు, ఎప్పుడూ రెండు మూడూకంటె ఎక్కువివ్వని నాయుడు హఠాత్తుగా పది ఇచ్చేసరికి తన కోరికకూడా తీరుస్తాడు అప్పిచ్చి, కోరిక తీరబోతుతూంది అనే ఆనందంచేత.


# కేప్సర్

వ్యాధి గుణపరచబడును.

**SIDDA VAIDYASALAI**

No. 41, Big Sowrastra St., TIRUCHIRAPALLI-8


## గమనిక

''కథాంజలి''లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ భాద్యులుకాదు. —సంపాదకుడు.

★

రవీంద్ర ఆర్టు పిక్చర్సువారి ''అమ్మా నాన్న'' చిత్రంలో ఒక దృశ్యం.

★



బనియన్ల తయారింపుల్లో
మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్_సరైన కొలత
★ విస్పా ఫైన్_సరైన కొలత
★ T.N.H స్పెషల్_సరైన కొలత
★ హాంక్ కాంగ్_(రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)
తయారించువారు:
ది సంజప్పా హొజియరీస్ తిరుపూరు_2


ఊహాలోకంలో తేలిపోతూన్న జోగుల్ని అడిగాడు. 'ఏరా ఏంటాలోచిస్తున్నవ్ పది చాలునా చాల దానా, ఈసారి మరింత ఆశ్చర్యపోయాడు జోగులు.

'ఆఁ ఆఁ ఏంలేదు, సరిపొద్దిలెండి' అన్నాడు తడబతు, సరే తొందరా బయలుదేరు అనేసి గబగబ వెళ్ళిపోయాడు నాయుడు శీవిగా.

ఆతరువాత, ఎక్కడో అప్పడిగి ఇంత అన్నంవండి క్యారియర్లో పెట్టి తెచ్చిన లచ్చి అతని ఆకలికి ఆహార మైపోయింది. ఆమె విలపించింది, రోధించింది, బ్రతి మాలింది, ప్రాదేయపడింది, కాళ్ళు పట్టుకుంది.

ఆకలిగా ఉన్న సింహం అందమైన లేడిని చూసి ఆగుతుందా! ఏమిచేసినా ఆమె ప్రయత్నాలు ఫలించ లేదు, రాక్షసుడివంటి నాయుడి కబంద హస్తాల్లో ఆ అబల నలిగిపోయింది. మానవ జీవితానికి, ముఖ్యంగా ఆడదానికి మహోన్నత సంపదయిన శీలాన్నే పోగొట్టు కొంది, వంచించబడింది. (సశేషం)

WECO మోటార్లు-పంపులు
మరియు
మోనో బ్లాక్‌లు
* చక్కని పరుగు.
* చిరకాల మన్నిక.
* ఖర్చులో తక్కువ.
మా తయారింపులు :
* 3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.
* సింగిల్ ఫేస్ మోటారులు.
* సెంట్రిఫ్యూగల్ పంపులు.
* డొమెస్టిక్ పంపులు.
* మోనోబ్లాక్ సెట్స్.



: వివరములకు :
వేక్‌ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని
పీలమేడు [తపాలు పెట్టె నెం. 1623] కోయంబత్తూరు - 641004
స్టాకిస్టులు :_శ్రీ వరదరాజా ఏజెన్సీస్, 4_4_168, మహాకాళి స్ట్రీట్, సికిందరాబాద్_500003

Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Street, Madras-600001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 17 & 19, Badrian Street, Madras-600001.